
2364



ప్రబోధిని



శ్రీ కృష్ణా, గుంటూరుమండల విశ్వబ్రాహ్మణ
సమాజ పక్షమున ప్రకటింపఁ బడు మాసపత్రిక.
ఇందు,నీతి ,మత,సంస్కరణ,భాషా, శిల్పవిషయములు చర్చింపఁబడును

సంపుటము. 7. | గుంటూరుజిల్లా,దుగ్గిరాల, మే 1915. | సంచిక. 5.

గ్రంథ విమర్శనము.

‘డీటైల్డు శిలబస్స్’ అను ఆంగ్లనామముగల తెలుగుగ్రంథ మొకటి మా కార్యస్థాన మలంకరించినది. ఇందు మొదటి ఏఁడుతరగతుల విద్యార్థులకు బోధింపవలసినమార్గములు వివరింపఁబడినవి. సంభాషణ, రచన, వ్రాత, చదువుట, వ్యాకరణము, అర్థముగ్రహించుట మున్నగువానియందుఁ దప్పొప్పులరయుమార్గములు కడుజాగ్రతగ వివరింపఁబడినవి. ఇందుపాధ్యాయులు గమనించవలసిన చక్కనివిషయములుకలవు. వెల రెండణాలుమాత్రమే గ్రంథకర్త గుండు రాఘవదీక్షితులుగారు, టీచర్ పోర్డ్, యం., ఎల్. ఎం., గరల్సు హైస్కూలు, గుంటూరు. ఉపాధ్యాయులే లోకమునకు మహోపకారులు. వారివిధులను దెలుపుగ్రంథమునురచించుట నిజమైన లోకోపకారము.

హిందూమతము.

ప్రపంచమునందలి అన్ని మతములలో హిందూమతము మిగుల యుత్కృష్టమైనది. ఇతరమతములు ఒక్క విషయమును మాత్రము బోధించుచు, ఆమార్గము ననుసరించి నడచుకొనువారికే మోక్షము కలదనియు, తద్ధితరమార్గముల ననుసరించువారికి నరకము సంభవించుననియు చెప్పుచున్నవి. హిందూమతము అన్ని మార్గములను బోధించును. "యేమార్గము ననుసరించి నన్నారాధించినను మోక్షము నిచ్చుచున్నాను." అని శ్రీకృష్ణభగవానుఁడు చెప్పియున్నాఁడు. ఎవఁడేమార్గము ననుసరించినను గమ్యస్థానమొక్కటియే. ఒకవలయము (సర్కిల్)లో మధ్యప్రదేశము (సెంటరల్ పాయింటు) నుండి వలయమువరకు నెన్నిగీతలైనను గీయవచ్చును. కాని యిన్నిగీతలు గీయవచ్చునని నిర్ణయించుటకు రేఖాగణితమువలన నెవ్వరికిని సాధ్యపడదు. ఏమార్గము ననుసరించి నడచినను మధ్యప్రదేశమునకే పోవును. క్రీస్తు లేక క్రైస్తవమతము లేదు. క్రీస్తుదక్క నితరుల నారాధించుట నరకమని ఆమతమువారి భావము. మహమ్మదు లేక మహమ్మదీయమతము లేదు. మహమ్మదుదక్క నితరుల నారాధించరాదని వారి భావము. ఆయామతము లొక్కపురుషునిచే జనించినవి. అనగా కల్పింపబడినవి. హిందూమత మపౌరుషేయము. సత్యమే దీనికి మూలము.

ఎవ్వఁడేమార్గము ననుసరించినను తానెవ్వరు? తన కేమి కావలయును? ఇహలోకసౌఖ్యముకంటె పరలోకసౌఖ్యము లతీతములనుటకు కారణమేమి? అవి యెట్లుండును? అనునవి బాగుగా విచారింపఁబడవలయును. మనశరీరమునం దాత్మ కలదు. పరమాత్మ వేఱుగానున్నది. అదియే పరబ్రహ్మము. అతఁడు నిర్గుణుఁడైనను సగుణుఁడై భక్తులయొక్క ఆత్మను తనయందు లీనము చేసికొనుచున్నాఁడు. ద్రవపదార్థమగు క్షీరమునకు రూపము లేకున్నను మన మేపాత్రలో పోయుచున్నామో ఆపాత్రయొక్క రూపమును ధరించి మనకు పానయోగ్యమగుచున్నది. ఆతీరుననే పరమాత్మయును మన హృదయమునం దావాహిం

పఁబడిన రూపమును దాల్చి వశపడి మనఆత్మను తనయందు లీనముచేసికొనుచు-
న్నది. ఆత్మను పరమాత్మతో లీనముచేసికొనుటకు యోచించిన సెంతసులభ
ముగానుండునో ప్రయత్నించిన నంతయసాధ్యముగా నుండును. ఏలనన మన
ల నావరించియున్న క్రోధాదులు నిర్భేద్యములై మన యుద్యమమును నిలుపు
చున్నవి. కాని వానిని భేదించుటకును మార్గముగలదు. క్రోధాదులతోపాటు
సుఖదుఃఖములును మనుజుల నావరించియున్నవి. శరీరసుఖమును కాపాడుట
కై క్రోధాదు లుపకరించుచున్నవి. శరీరసుఖమును వదలుకొనుటవలన నాత్మ
కు సుఖము కలుగుచున్నది. అకళంకవిశ్వాసముగలవాఁడును అకృత్రిమ భక్తిగల
వాఁడును శరీరసుఖమును సులభముగా వదలగలఁడు. అందు కొక యుదా
హరణగలదు. మిక్కిలి అసహ్యాకరమైనట్టియు నిరుపయోగమైనట్టియు నొక
దానిని గురుకట్నముగా కోరబడిన రాజు ములఖును సమర్పింపనెంచగా యోగి
అంతకంటెను అసహ్యాకరమైనది కావలెనని కోరెను. రాజు యోచించి స్వా
మీ తెలసినది. "ఈశరీరముకంటె నసహ్యామైనది వేఱులేదు. ఈశరీరము
ను మీకు సమర్పించుచున్నాను" అని చెప్పెనట. అందువలన నతఁడు శరీర
సౌఖ్యమును వదలుకొనెనని భావము. ఇందువలన శరీరసుఖమును వదలు
కొనుట సాధ్యమని తెలియగలదు. ఆత్మను పరమాత్మను సమీపించుటే సుఖ
ము. అదియె మోక్షము. అది భక్తివలన గలుగును. భక్తివలన మోక్షము
ను జ్ఞానమువలన సంశయమును సంభవించును. సంశయాత్మ నాశముపొందెం
దును. అనువిషయము ఏమార్గము ననుసరించి నడచినను బోధపడుననుటవల
న హిందూమత ముత్తమమనఁబడును.

అన్నిటికంటె నీ మతధర్మములను బాగుగాఁనెఱింగి, ఆశ్రమధర్మములను
యథావిధి నాచరించి, తమ విద్య, బుద్ధిబలములను లోకోపకారమునకు వినియో
గించుటకు విరాగులైయున్న కొందఱు జ్ఞానుల యభిప్రాయ మొక్కటి గ్రహింప
నగును. శీతోష్ణములు సమము. పుణ్యపాపములు సమము. వివేకా వివేక
కములు సమము. అందఱికి గమ్యస్థాన మొక్కటియే. పుణ్యము చేసినవారును పా
పము చేసినవారును సమానఫలము ననుభవింతురు. సుకృతదుష్కృతముల నాచరించి

నవారికిరుపురకను జన్మలేదు. ఉందుననుభావమున ఘననీచములు లేక సమానప దవిననుభవింతురు. వెంకటరామశర్మ సచ్చిదానందస్వామి మున్నగువారియు పన్యాసములవలన చాలవఱకీభావమే బోధపడినది. ఇచటనే హిందూమతము వివేకమైనదనువారి యవివేకము తేటపడగలదు. ఒకచోట పాపకార్యములు చేసినవారికి నరకమును, సత్కార్యములను చేసినవారికి పుణ్యమును సంభవించు ననియు, వేఱొకచోట పుణ్యపాపములకు సమానఫలమనుటయు యవివేకమన బడవచ్చునుగదా? కాదు. ప్రపంచతత్త్వమును రమణీయముగ నమపుట కిది ముఖ్యమార్గము. దూషించుటవలన గాని ధ్యానించుటవలన గాని ఈశ్వరనామ ముచ్చరించవలయునని మనవారి భావము. దేశమున నెన్నిమతము లుండునో అంతశీఘ్రముగ నభివృద్ధిఁజెందునని వివేకానందుడు నుడివియున్నాడు. అనేకమార్గముల నవలంబించుటవలననే హిందూమత ముత్తమోత్తమమని చెప్పఁదగియున్నది. మతమునకును రాజ్యమునకును మిగుల సంబంధముగలదు. రాజ్యము మతము ననుసరింపనిచో పరస్పరగుణహీనముగనుండను. హిందూదేశముయొక్క పూర్వపుఔన్నత్యమును, మతములయొక్క సంఖ్యను నొక్కసారి స్మరించినయెడల, మొత్తముమీద హిందూమతము ప్రపంచమునందలి అన్నిమతములలో నుత్తమమైనద. తెలియగలదు.

---

65 ఆ॥వృ. పారావత క్షౌద్రఘృతోపమావా
క్షౌమస్యవస్త్రస్యచతుల్యవర్ణా
యాసోమవల్ల్యాశ్చ సమానరూపా
సాప్యాశుతోయం కురుతేఽక్షయంచ ॥౧౦౮॥

అ॥ పావురపిట్ట, తేనె, నెయ్యి, ధవళవస్త్రము, తిప్పతీగ వీటి వర్ణముగల ఱాళ్లుండుచోట త్రవ్విన నం దపోహ్యంబగు జలంబుండు.

66 ఆ॥వృ. తామ్రైస్సమేతా వృషతైర్విచిత్రై
రాపాండుభస్మోష్ట్రఖరానురూపా
భృంగోపమాంగుష్ఠిక పుష్పికావా
సూర్యాగ్నివర్ణాచ శిలావితోయా ॥౧౦౯॥

అ॥ ఎఱ్ఱనిమచ్చలును, నానావిధవర్ణములును, తెలుపుబూడిదె గాడిదె, పీటివర్ణంబులును, సూర్యాగ్నుల వర్ణంబునుగల ఱాళ్లుండు చోట జలంబు లుదయింపదు.

67 ఆ॥వృ. చన్ద్రాతపస్ఫటిక మౌక్తిక హేమరూపా
యాశ్చేంద్ర నీలమణి హింగులకాంజనాభాః
సూర్యోదయాంశు హరితాళనిభాశ్చయాస్స్యు
స్తాశ్శోభనామునివచోఽత్రసువృత్తమేతత్ ॥౧౧౦॥

అ॥ వెన్నెల, స్ఫటికములు, ముత్యములు, బంగారు, వెండి, నీలమణులు, ఇంగువ, ఉదయించు సూర్యుని కిరణములు, హరిదళము, వీటి వర్ణంబులుగల ఱాళ్లుండుచోట త్రవ్విన మంచి యుదకంబు లుదయించును.

68 శ్లో॥వృ. ఏతాహ్యభేద్యాశ్చ శిలా శ్శివాశ్చ
యక్షైశ్చనాగైశ్చసదాభిజుష్టాః
యేషాంచ రాష్ట్రేషు భవంతిరాజ్ఞాం
తేషామనావృష్టిర్నభవేత్కదాచిత్ ॥౧౧౧॥

అ॥ పైనజెప్పిన నీపాషాణంబులు మంగళకరంబులైనవిగను, యక్ష నాగులచే సేవింపబడుచుండునవిగను, భేదింపందగనివిగ నుండుటచే నివి యేరాజుల రాజ్యంబునందుంటున్నవో ఆదేశంబునందనావృష్టిభయంబు సంభవింపదు. ఇక జాళ్లంబగల్చు విధంబును వివరించెద;—

69 శ్లో॥వృ. భేదంయదా నైతి శిలా తదాసీం
పాలాశకాష్ఠైస్సహతిందుకానాం
ప్రజ్వాలయిత్వా నలమగ్నివర్ణా
సుధాంబుసిక్తా ప్రవిదారమేతి ॥౧౧౨॥

అ॥ వాపీకూపాదులోనర్చు కాలంబున బగల్చ నశక్యంబగు పాషాణంబులుండెనేని నాజాళ్లమీద మోదుగకట్టెలు తుమికికట్టెలు వీటి పేర్చి అగ్నినుంచి యెఱ్ఱగనగునటుల ప్రజ్వలింపంజేసిపిదప సున్నపు జలంబుచే జల్లార్చిన నా పాషాణంబులు పగులును.

70 శ్లో॥వృ. తోయంశ్రృతం మోక్షకభస్మనావా
యత్సప్తకృత్వః పరిషేచనంతత్
కార్యంశరక్షారయుతం శిలాయాః
ప్రస్ఫోటనం వహ్నివిపాచితాయాః ॥౧౧౩॥

అ॥ మఱియు పూర్వమువలెనే మోదుగకట్టెలు తుమికికట్టెలచే జాళులంగాల్చి మొక్కపుచెట్టుకట్టెలను భస్మంబుగావించి దీనిని నైనను

దర్భలభస్మంబు నైనను, ఉదకంబున నైచి చక్కగకాచి యాజలంబును పైనకాల్చిన రాళ్లపై యేడుమారులు జల్లిన నవి వ్రాల్లి పగులును.

71 ఆ॥వృ. తక్రకాంజికసురాస్సకులుత్థాతోయాజితాసి బదరాణిచతస్సిః
న ప్తరాత్రముషితాన్యభితప్తాందారయంతిహిశిలాం పరిషేకైః

అ॥ మఱియు నుదకంబున మజ్జిగ, కలి, కల్లు, ఉలవలు, రేగుకాయలు వీటిని జేర్చి చక్కగకాచి పాషాణంబులందు బోసి యేడుదినములు నివురబెట్టినను నారాళ్లుపగులును.

72 ఆ॥వృ. నైంబం పత్రం త్వక్చనాళంతిలానాం
నాపామార్గం తిందుకంస్యాద్గుడూచీ
గోమూత్రేణశ్రావితః క్షార ఏషాం
షట్కృత్వోతప్తపితోభిద్యతేశ్మా ॥౧౧౫॥

అ మఱియు వేపాకు, వేపపట్ట, నువ్వులకాడలు, ఉత్తరేణి తుమికిపట్ట తిప్పతీగె, వీటిని భస్మంబుగాచేసిచి అవ్వుపంచితమునందు నైచి వుడకబెట్టి నా గోమూత్రంబును పాషాణంబునందుపోసి ఆఱుదినములు వూరబెట్టిన నా ఱాళ్లు భేదింపబడు.

73 ఆ॥వృ. అర్కం పయోహుడ్వా హా విషాణమషిసమేతం
పారావతాఖుశకృతాచయుతం ప్రలేపః
టంకస్య తైలమథితస్యతతోస్యపానం
పశ్చాచ్ఛితస్య నశిలాసుభవేద్విఘాతః ॥౧౧౬॥

అ॥ మఱియు జిల్లేడుపాలు, శృంగిభస్మము పావురపు రెట్టలు ఎలుకపెంటికలు, వీటిని నువ్వులనూనెతో నూఱిచి ఆయుధములకు లే

పనము జేసి వానబెట్టి నా యాయుధములచే ఊహ్లింబగల్పిననూ పదును గొరవడకుండును.

ఆ॥వ్ర. క్షారే కదళ్యామథి తేనయుక్తే
74 దినోషి తేపాయితమాయసంయత్
సమ్యక్శితం చాశ్మని నైతిభంగం
నచాన్య లోహేష్వపితస్య కౌంఠ్యమ్ ॥౧౧౭॥

అ॥ అరటిపట్టను గాల్చిన భస్మమును మజ్జిగలో వేసి కలిపి ఆయుధములకు నెట్టగకాల్చి యందు నైచి యొకదినము యూరబెట్టి నా యాయుధములచే త్రాగ్లను బగల్చినను, నితర లోహములయందు ప్రయోగించినను వాడిచెడకనుండు. ఇక చెరువులనిర్మాణవిధనివకాణించెద;—

75 శ్లో. పాలీం ప్రాగపరాంబు సుచిరం దత్తేజలయామ్యోత్త
రాకల్లోలై రైరనదారి క్షతిమరుతాసా ప్రాయశః ప్రేరితైః
తాంచేదిచ్ఛతిసారదారుభిరపాం సంపాతమావారయే
త్పాషాణాదిభిరేచవా ప్రతిచయం క్షుణ్ణాం ద్విపాశ్వాదిభిః॥

అ॥ తూర్పుపడమరలుగ కట్టలుగట్టిన నాచెరువునందు బహుకాలము జలంబుండు. దక్షిణోత్తరంబులుగ చెరువులకట్టలుకట్టిన పడమటిగాలి కొట్టుటచే నలలు లేచబడి నవి శిథిలంబులగు. కావున చెరువు కట్టను మిక్కిలి బలంబుగల కొయ్యలచేతనైనను, పాషాణంబులచేనైనను, ముందుప్రక్క దృఢంబుగ నుండునటుల కిట్టి వెనుకప్రక్క మట్టిపోసి ఏనుగులు మొదలగువాటి చే త్రొక్కించి గట్టిపరచవలయు.

76 ఆ॥వృ. కకుభవటామ్రప్లక్ష కదంబై
స్సనిచుల జంబూవేతసనీపైః
కురవకతాలాశోక మధూకై
ర్బకుళ విమిశ్రైశ్చావృతతీరామ్ ॥౧౧౯॥

అ॥ వంకమద్ది, మఱ్ఱి, మామిడి, జువ్వి, కడిమి, ఎఱ్ఱగన్నేరు, నేరేడు, ప్రబ్బలి, వేప, యఱ్ఱగోరింట, తాటి, అశోకము, ఇప్ప, పొగడ, ఇప్ప, మొదలగు వృక్షంబులను చెరువుకట్టలపైనుంచవలయును.

77 ఆ॥వృ. ద్వారంచ నైర్వాహిక మేకదేశే
కార్యం శిలాసంచితవారిమార్గమ్
కోశస్థితం నిర్వివరం కవాటం
కృత్వాతతః పాంసుభిరావపేత్తమ్ ॥౧౨౦॥

అ॥ మఱియు తాళ్లచే గట్టిగా కట్టబడినదిగను సున్నము చక్కగా పూయబడినదిగను సందులులేని కవాటంబులుగలదిగ నుండు జలద్వారంబులను నొనర్చి యందుపై మట్టివేయవలయు. ఇక బావి త్రొవ్వుటకు నక్షత్రములు వివరించెద;—

78 ఆ॥వృ. శ్రవణశ్చానూరాధాపుష్యధనిష్ఠోత్తరాణి రోహిణ్యః
శతభిషగిత్యారంభే కూపానాం శస్యతే భగణః ॥౧౨౧॥

అ॥ శ్రవణము, అనూరాధ, పుష్యమి, ధనిష్ఠ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, శతభిషము, ఈ నక్షత్రములయందు బావులు త్రవ్విన శుభముగలుగు. ఇక దిక్కుల నిర్ణయము వచించెద;—

79 శ్లో. ఆగ్నేయో యదికోణే గ్రామస్య పురస్య వా భవతి కూపః
నిత్యంకరోతి దాహం జలమపి త్రైవ చంచలం ప్రాయః

నైర్‌ఋతికోణే బాలక్షయం వనితాక్షయంచ వాయవ్యే
దిక్త్రియమేతత్త్యక్త్వా శేషాస్తు శుభావహాః ప్రోక్తాః ॥౧౨౨॥

అ॥ గ్రామమున కైనను, పురమున కైన నాగ్నేయదిశయందు బావి త్రవ్విన నందు జలము లస్థిరములగుటయు గాక సంతాపమును గలుగజేయు. నిర్‌ఋతిదిశయందు త్రవ్విన పుత్రనాశనమును వాయవ్యదిశయందు త్రవ్విన భార్యానాశనమును గలుగు కావున నిమూడు దిశలను వదలి నితరదిక్కులయందు త్రవ్విన శుభము వాటిల్లు.

ఆ॥వృ॥ కృత్వా వరుణస్యబలింపట వేతసకీల కంసితాస్థానే కుసుమైర్గంధైర్ధూపైస్సంపూజ్యనిధాపయేత్ప్రథమమ్ ॥౧౨౩॥

ఇతి శ్రీ వరాహమిహిరకృతౌ బృహత్సంహితాయాం జలార్గళ శాస్త్రే ధనంనామ చతుః పంచాశోధ్యాయః

అ॥ ఇటుల శుభనక్షత్ర శుభదిశలయందు వాపీ కూపాదుల నిర్మాణంబు జేయుచో ప్రథమంబున వరుణబలి గావించి జలనాడి తెలుపు మార్గంబున మద్దికూటమైనను, ప్రబ్బలికూటంబునైనను నాటి దానిని పుష్పంబులచే బూజించి ధూప దీప నైవేద్య తాంబూలాదు లొసంగి పిదప వాపీకూపాదుల నిర్మాణము జేయవలయు ఇటుల జేసిన శుభంబు గలుగు.

ఇట్లు వరాహమిహిరాచార్యులచే రచియింపబడిన
జలార్గళశాస్త్రము ముగిసెను.
మంగళం భవతు.

పీఠిక.

"పంచసిద్ధాంతికా, బృహజ్జాత" కాదిగ్రంథములను రచించిన వరాహమిహిరునిచే రచింపఁబడిన దృగార్గళశాస్త్రమొకటి యిటీవల నాకుదొరకినది. భూమిలోపల నెంతెదూరమున జలముండునో ఏయే ప్రదేశములందు జలముండునో నిందువర్ణింపఁబడినది. ఈగ్రంథము నందు ౧౨౩ శ్లోకములుగలవు. ఈగ్రంథము వరాహ మిహిరునిచే రచింపఁబడినదా లేదాయని చర్చించుటకు సాధనములేమియును లేవు. ఇందు కొంతభాగముసారస్వతమునిచేతను మఱికొంత భాగముమనువు చేతనుచెప్పఁబడగా వరాహమిహిరునిచేరచింపఁబడినటులనీగ్రంథమువల నదెలియగలదు. ఈగ్రంథమునందు వర్ణింపఁబడినటులజలము పడునో పడదో చూచి తమ యనుభవమును లోకులకుఁదెల్ప వ్యవసాయాభివృద్ధికిఁదోడ్పడు మా చదువరుల కర్తవ్యమై యున్నది. రచించి ప్రక టించువారికంటె శోధించి యనుభవములోనికిఁదెచ్చువా రరుదుగా నుండుటవలననే దేశశిల్పములు చాలవఱకుక్షీణించినవి. మాయొద్దగల యనేక శిల్పగ్రంథములలో దీనిని ఆంధ్రులు పరిశీలింతురుగాతయని తొలుత ప్రకటించుచున్నారము.

వడ్డెపాటి నిరంజనశాస్త్రి

(పూర్వసంచితానుబంధము.)

రాజశేఖరుడు వానికి గొంతధనమునిచ్చి యొప్పించి, తన వస్త్రములను వానికిచ్చి వానిబట్టలను దాను దీసికొనెను. విందునకై బోవుచుండెను.

15. విందు:—రాజశేఖరము బైరాగివేషముతో రాజనగరు సమీపించెను. విందు ప్రారంభమైనది. ద్వారమునొద్దనున్న భటుడు వీనిని లోనికి బోనీయడయ్యెను. అంతట నితడా భటునెత్తి కందకమున బడవైచి లోనికి బోయెను.

బిచ్చగాండ్రును, బైరాగులును జాలమంది పానపాత్రలను బట్టుకొని పానకమునకై జూచుచుండిరి. రాజశేఖరమును వారిలోగలిసికూర్చుండెను. అంతట రాగలత నెమ్మదిగవచ్చి చెలికత్తెయొకతె అందిచ్చుపాత్రతో పానకము నందుకొని వడ్డింపుచుండెను. రాజబంధువులకు వడ్డన ప్రారంభించినది. ఆ సమయమున బైరాగి యొకడు " ఓ మహారాణీ! ఈశ్వరసేవకులము; మమ్ము బ్రోచుము, నీకోరిన వరుడు లభింపగలడు. మహాదృష్టవంతురా లయ్యెదవు మాకు బానకము వేగిరమిమ్ము " అని కేకలు వేసెను.

ఆదేశమున బైరాగులయెడ గౌ[illegible]ము హెచ్చు. వారిని గద్దించి కొట్టి తిట్టి అవమానించుట దోషము. వారి[illegible]ృప్తిజేసినయెడల దేవుడు తృప్తినొందునని నమ్మకము. కావున రాగలత [illegible]చుచున్న బైరాగికి వెంటనే బానకము నిచ్చినది. " మహారాణీ! నీకోరిక తప్పక సిద్ధించును. నీ పెండ్లిమహోత్సవము సాటిలేనిదై వెలయును " అని బైరాగి వెడలిపోయెను. అందఱును వానిని చంచలచిత్తుడని భావించి విశేషించి విచారణజేయనొల్లక యూరకుండిరి.

16. పెండ్లి:—పెండ్లివారందఱును వచ్చిరి. రాజబంధువు లందఱును సభనలంకరించిరి. పెండ్లికుమారుడు పెండ్లిమంటపమున గూర్చున్నాడు. లగ్నసమయమైనదని బ్రాహ్మణులు వేగిరపెట్టుచున్నారు. రాగలత బైరాగిమాటలదలంచి తహతహపడుచున్నది. వానిరాకకై దేవుని వేడుచున్నది.

ఆకస్మికముగ రాజశేఖరము పెండ్లిమంటపమున నుఱికినాడు. పెండ్లి పీటమీదనుండి పెండ్లికుమారుని నావలకు ద్రోలించినాడు. క్షణకాల మందఱును వెఱగుపడి చూడసాగిరి.

అక్రూరుడు వీనినిగుర్తించి కోపముతో "ఓరీ! నీవేలవచ్చితివి? నీకిక్క్రీడ నేమిపని?" యని యడిగెను.

"నావధువును (పెండ్లికూతురును) వెదకుకొనవచ్చితిని. ఆమెను మీరు నాస్వాధీనముచేయరేని మీప్రాణములు నాస్వాధీనమగును" అని రాజశేఖరుడు పలికెను.

అంతట నందఱును గోపముతో వానిపైబడిరి. ఇదంతయు గనిపెట్టి చూచుచున్న విజయుడు రాజశేఖరుడు వెంటవచ్చిన వేయిమందికిని సన్నచేసినాడు వారు వాకిటనే కాచియున్నారు. క్షణకాలములో పోరు భీకరమైనది. క్షణకాలములో పెండ్లిమంటపమున పెండ్లివారు లేరైరి.

17. రాజశేఖరుడు తనచరిత్రను జెప్పుట:—అక్రూరుడొక క్రీపీఠముమీద గూర్చుండగా రాజశేఖరుడు వేరొకదానిపై గూర్చుండి తనచరిత్ర నిట్లు జెప్పెను.

నేను సుదేశపురాజగు అలఘురాజు కొమారుడను. నేను క్షత్రియుడను. దొంగలు నన్ను నా పం మంచి స్నేహితులను దీసికొనిపోయి సముద్రములో విడిచిరి. నీవు మమ్మ ను దయతో బ్రోచితివి. మంచివిద్యల నేర్పించితివి. శూరులనుజేసితివి. వారెవరో నాపై నేరముల జెప్పియుందురు. నావర్తనము నింద్యమని నీ లంచియుందువు. రాగలతకు నాపై ప్రేమగలదు. నాకు నామెపై ప్రేమగలదు. మేము నీయాజ్ఞలేక వివాహమాడదలంచలేదు. నీయాజ్ఞకొఱకై యుపాయముల నాలోచించుచుంటిమి. నీవ కారణముగ గోపించి నన్ను దేశమునుండి తఱిమివేసితివి. ఇక నీవు నాకామెనీయక తప్పదు.

"మఱియును వినుము. నీవు నాకు తగుసహాయముచేయుము. నాతోడరత నాలిదీవియోధులు వేవురున్నారు. నీవు కొందఱినంపుము. నేను కొద్దికాల

ములోనే సుదేశమును మలలజయించి, దొంగలను దఱిమివేసివచ్చెదను. అప్పుడే నీవు రాగలతకును నాకును పెండ్లిచేయవచ్చును. ,,

ఇట్లనుచు నక్కడే దాపుననిలిచియున్న రాగలతను చేబట్టుకొని దీసికొనివచ్చెను. ఇద్దరును రాజునొద్ద మొకరించిరి. రాజు ప్రేమమీర వారి నాశీర్వదించెను.

18. స్వదేశమునకై ప్రయాణముచేయుట:—రాజశేఖరను కొంతసేననుదీసికొని విజయుడు వెంటరాగా స్వదేశమునకై ప్రయాణము సాగించెను. విమతుని వారుపిలువలేదు. అతడును వారితో పోగలచలేడు.

సేనలు సుదేశమున ప్రవేశించినతరువాత వారి నొకచ్చోటనిలిపి విజయుడును రాజశేఖరమును మాత్రము నగరునకై బోసాగిరి. త్రోవలో నొక రాజపుత్రభటుడు చెట్టుక్రింద నిద్రింపుచుండెను. ఆతనియాకారమునుబట్టి తమదేశీయుడని వీరు నిర్ణయించిరి. ఆతడు ముసలివాడు. కవచాదులను దొడిగికొనియుండెను. పూర్ణముగ నానవాలువట్టుటకు వీలు లేకుండెను.

రాజశేఖరమతనిని కొట్టిలేపెను. “ నీవెవ్వడవో సుదేశీయునివలె గాన్పించుచున్నావు. నీవీ దొంగలసేవించుటేల? నిన్నిప్పుడు చంపివేయవలదా? ఇంత నీచుడవైతివేల? ,, అనియడిగెను.

ఆతడు “ అయ్యలారా! నేను ముసలని. నాకీసేవ యిష్టములేకున్నను జేయలవసివచ్చినది. నామనస్సున రాజశేఖర రాకుమారునినిలిపి సేవింపుచున్నాను. ఆయన యెప్పుడో వచ్చితీరును. ఇంత యాలస్యముచేయుటేలనాయని ఆశ్చర్యపడుచున్నాను. ఈదొంగల నశవెప్పుడు బాఱదోలునోగదా! నాకు విజయుడను కొమారుడుండెడివాడు. ఆతడొక్కడే పుత్రుడు. ఆతడును రాజపుత్రునితోడ నున్నాడు. వాని నొక్కసారి చూచినచో నేను సుఖముగా చావగలను. అదియే నాచివఱికోఱిక ,, అనిపలికెను.

19. తండ్రికొడుకులు:—“ ఓ శూరాగ్రేసరా! ఇంక సంతోషింపుము. ఇదుగో రాజశేఖరమును విజయుడును నిక్కడ నున్నారు! అని రాకుమారుడు పలికెను.

విజయుడు గుఱ్ఱముమీదనుండి దుమికి తండ్రికి వందనముచేసెను. తండ్రియు వానిశిరమును నిమిరి వాని నాశీర్వదించెను. అందఱును సంతోషములతో బాష్పములవిడిచిరి. ముసలివాడు రాజశేఖరమునకు సాగిలపడబోగా రాజకుమారుడతనినాపి, కౌగలించుకొని ఆదరించెను. “నీవు నాతండ్రిస్నేహితుడవు. నాకు వంద్యుడవు” అనిపలికెను.

“అన్నలారా! మీరీదేశస్థితి తెలిసికొనవచ్చినట్లున్నది. మీసేనలెక్కడ? ఏలయాలస్యము. రాణి గుణవతి జీవించియున్నది. ఆమెను సేవించుటకే నేను దొంగలసేవయందు నిలచినాను. మీరాక కామెయెంతయు సంతసించును. ఈదొంగలను జంపకుండ మీరామెను జూడజాలరు” అని ముసలివాడు చెప్పెను.

రాజశేఖర మొకశంఖమునూదెను. సైనికులందఱును వేవేగవచ్చిరి.

20. తల్లిదర్శనము:—రాజశేఖరమును, విజయుడును సేనలనడుపుచు స్వల్పకాలములోనే దొంగలను జంపివేసిరి. కొందఱినిదఱిమివేసిరి. దొంగలనాయకుడు విజయునిచే జచ్చెను.

అంతట జయశీలురు దేవాలయమునకేగి దేవినిదర్శించిరి. జయమునొసగినందుకు దేవికి వందనములర్పించిరి. విజయుడును రాజశేఖరుడును రాణి గుణవతియొద్దకేగిరి. ఆమెనుజూడగానె వీరు సాష్టాంగము వందనములాచరించిరి. వీరినిజూచినందులకామెయు నామెనుజూడగలిగినందులకు వీరును కడు సంతోషించిరి. వీరి యానందము వర్ణింప మాచేతగాదు.

“తల్లీ! నేనింతవఱకు నాలస్యముచేసినందులకు క్షమింపుము. సమయము వేచియుంటిని. ఇప్పుడు నీకోరికను ఫలింపచేయగలిగితిని” అనుచు రాజశేఖరుడు తాను దొంగలరాజునుండి తిరిగి దీసికొనగలిగిన కిరీటము నామెపాదములకడబెట్టెను.

ఆమె కడు సంతోషించి, దానిని వానిశిరమునయుంచి ఆశీర్వదించెను.

"జననీ! నీవు నీకుమారుని జూడగల్గితివని ఆనందించుచున్నావు. నిన్నింకను నానందింపజేయుచున్నాను. నీకు ముద్దులకోడలిని దెచ్చెదను. ఆమెసేవలనందుటకు నీవెంతయు సంతసింతువు,, అని రాజపుత్రుడు పలికెను.

21. విమతుడు రాగలతను జెఱబెట్టుట:—రాజశేఖరుడు వెడలిపోగానే విమతుడు చాలమంది పనివాండ్రను జేర్చి నడిసముద్రములో నొకకోటను గట్టించెను. కొంతకాలమునకతడు అక్రూరునిదగ్గఱకువచ్చి "మహారాజా! రాజశేఖరశూరకేసరి సుదేశమును జయించినాడు. అక్కడ నల్లరులు లేకుండ రాజ్యమును గాపాడుచున్నాడు. ఆయన వెంటనేవచ్చుట కిష్టపడలేదు. కావున రాగలతాదేవిని దోడ్కొనిరమ్మని నన్నంపినాడు.,, అనిచెప్పెను.

అక్రూరుడు రాగలతనుబంపుట కిష్టపడి యామెను ప్రయాణముగమ్మనెను. ఆమెకు వానిపై ననుమానముగలదు. వానివెంటజనుటకు నిష్టపడలేదు. విమతుని మాయవాదనలకును తండ్రియానతికిని వేరుచెప్పలేక రాజశేఖరుడు వానినంపినమాట నిజమేమోయని యనుకొనుచును రాగలత ప్రయాణమయ్యెను.

రాజశేఖరుడు అక్రూరునిరాజ్యమునకు వచ్చునప్పుడు సముద్రములో కోటనుజూచుట తటస్థించినది. యేదొంగలరాజో కట్టించెనని తలంచెను. అక్రూరునినగరునకు రాగానెవిమతుని మోసము తెలిసినది. వెంటనేసముద్రములోని కోటమీదికతడు బయనమైనాడు.

22. కోటముట్టడి:—రాజశేఖరుని చెలికాండ్రలో విమతుడుగాక పదునొకండుగురుగలరు. వారు అక్రూరునియొద్ద శూరులైయుంట మీరెఱుంగుదురు. వారందఱును రాజశేఖరునితో బయలుదేఱిరి. వారు సముద్రములోని కోటకై ప్రయాణముసాగించిరి.

కొంతకాలమునకు వారికా కోట కనుపించినది. తనతోడనున్నవారిని దూరముననిలిపి రాజశేఖరుడు ఒంటరిగ చిన్నపడవలో కోటదఱికి వెళ్లెను. ఆతడు ఆయుధములను దీసికొనిపోలేదు. ఒకత్రాటినిమాత్రము దీసికొనిపోయెను. దానిచివర నొకగాలముకట్టబడియున్నది.

ఇట్లు కోటదాపున కట్టియుండుటచే దానిమట్టును దిరుగుచు శంఖమునూదసాగెను. విజయు డాచిత్రధ్వనిని విని యొకకిటికిలోనుండి తలవెలుపలికి బెట్టి చూడసాగెను.

[illegible] రాజశేఖరుడు గాలపుత్రాటి నైగవేసెను. ఆగాలము విజయునకు [illegible] దగిలొగ్గెను. రాజశేఖరుడు వానిని దగలాగగా నతడు క్రిందపడెను.

రాజశేఖరుని శంఖము మరల మ్రోగినది. విజయుడును తక్కిన సహచరులు [illegible] కోటను ముట్టడిచేసిరి.

[illegible] విజయుడు — కోటలోనివారికిని వెలుపలివారికిని చాలసేపు యుద్ధము జరిగెను. తుదకు రాజశేఖరునకే విజయము లభించినది. కోటపా [illegible] శత్రువు కోటనుండి తప్పించబడినది.

విమతుని కాలుచేతులు గట్టివేసి ఒక చిన్న పడవయందుంచిరి. ఆకలి చేత [illegible] నడిసముద్రమున వానిని విడచివేసిరి. రాజశేఖరుడు త [illegible] హితులు వెంటరాగా రాగలతను దీసికొని అగ్రహారుని యొద్దకు బోయెను.

గొప్ప వేడుకతో రాజశేఖరునకును రాగలతకును పెండ్లిచేయబడినది. [illegible] అగ్రహారుని ఆశీర్వాదములతో వారందఱును బయలుదేరి రతనాలదీవి [illegible]గిరి అక్కడ విజయునకును ఆ రాజకుమార్తె సుశీలకును పెండ్లి జరిగినది

క్రొత్తవధూవరులును వారిస్నేహితులును, మహానందముతో సుదేశమునకేగి [illegible] గుణవతిని ప్రజలందరికిని సంతోషమునొడగూర్చిరి. కొలదిదినములకే రాజశేఖరునకును రాగలతకును పట్టాభిషేకమహోత్సవము జరిగినది. దేశమున సౌఖ్యము పొందుకొనినది అందరును క్షేమమున నుండిరి.

శిల్పకళాశాల.



దక్షిణయిండియాసంఘ సంవత్సరోత్సవ సందర్భమున ఈ ఏప్రిలు 10 తేదీ శనివారమునాడు ప్రభుత్వమువారి శిల్పశాఖాధికారియగు [illegible]యి. ఎమ్. తామసుదొరగారు శిల్పకళాశాల యొకటి స్థాపించుట యవసరమని నుడివియున్నారు. వారి నుడువుల గొన్నింటి నీదిగువను బొందుపఱచెదము.

పాశ్చాత్యదేశములందు శిల్పులు త్రివిధశిక్షలనందుచున్నారు. ప్రథమమున వారు సామాన్యవిద్యను బాగుగ నభ్యసింతురు. అటుపిమ్మట పేరెన్నికగాంచిన శిల్పకళాశాలలందు మూడుసంవత్సరములు విద్యాభ్యాసము చేయవలయును. అందు మొదటిసంవత్సరమున శిల్పశాస్త్ర పరిశోధన విధానమునుగూర్చి యుపన్యాసము లీయబడును. నిర్మాణపుటుపకరణములను, శీతోష్ణస్థితులవలన గల్గు మార్పులను, పరిసరముల యనుకూల్యమును నాయా శిల్పవిధానముల నెట్లు నిర్ణయింపుడు, పరిపక్వమునకు దెచ్చుట, శిల్పుల నిపుణతను, సమర్థతను శిల్పనాశక్తిని భావనను నభివృద్ధికి దెచ్చునో వారికి బోధింపబడును. ఆకాలమున నిర్మింపబడుచుండు భవనరాజముల దర్శించునవకాశములు గల్పింపబడుచుండును. ప్రతివిద్యార్థికిని దనస్వంతభావన ననుసరించి యూహలు జేయుటకును చిత్రభావసమీకరణము గావించుటకును ప్రోత్సాహమొసగబడును. చిత్రలేఖనమువలన వివిధశిల్పనిర్మాణ పరిస్థితుల రూపించి గ్రహించునటుల శిల్పవిద్యార్థులు శిక్షితులగుదురు.

కడపటి రెండేండ్లయందును శిల్పవిద్యార్థులు ఉన్నతశిల్పవిధానములను శిల్పశాస్త్రచరిత్రమును, పురనిర్మాణవిధానమును, చిత్రశిల్పనమును నేర్తురు, ఇదంతయు బూర్తియైనపిమ్మట వారొక శిల్పికడ సాంకేతవిధానముల నేర్చుకొని యనుభవమును సంపాదింతురు. అటుపిమ్మట వారు స్వయముగ శిల్పశాలల నెలకొల్పుట, ప్రభుత్వమువారి యుద్యోగముల గైకొనుటో నిర్ణయించుకొందురు

ఈదేశమునందు ప్రభుత్వమువారు శిల్పశాఖాధికారిని నియమించుటచేతను విద్యార్థివేతనముల నిచ్చుటచేతను శిల్పమునకు గౌరవపదవి నంగీకరించిరియున్నారు. అయినను వీరిచే ప్రోత్సహింపబడు శిల్పము ఉద్యోగాలయములకును ప్రభుత్వమువారికి సంబంధముగల వివిధములగు కట్టడములను నిర్మించునంతవఱకు సంబంధించినదే కాని శాస్త్రాభివృద్ధికి దోడ్పడజాలదు. ఈవిషయము పాఠశాల భవనములు, విద్యార్థిభవనములు, భోజనశాలలు మొదలగువాని రూపనిర్ణయముల బరిశీలించిన దేటపడగలదు.

పూర్వము దేశీయశిల్పము మహోన్నతదశయందున్నదని యిచ్చటి దేవాలయములు మొదలగు నుత్తమ భవనములే సాక్షియైయున్నవి. తిరిగిఆయున్నతదశకు శిల్పమును దీసికొని వచ్చుటకును వ్యాప్తిచేయుటకును శిల్పకళాశాల యొకటి యవసరము. ఇప్పుడు యింజనీయరింగు కాలేజీలో చదువువారిలో నుండియు సహజముగ చిత్రలేఖనము మొదలగువానిలో నభిరుచిగలవారిలోనుండియు విద్యార్థులను శిల్పకళాశాలకు రప్పింపవచ్చును. శిల్పశాస్త్రము నిటుల నుద్ధరింపవచ్చును. ఈ కళాశాల ప్రభుత్వమువారివలనగాక ప్రజలవలన నిర్వహింపబడవలయునని.

వీనితరువాత ఎస్. కృష్ణస్వామి అయ్యంగారు ప్రసంగించుచు నీదేశమున సరియైన శిల్పశాస్త్రప్రవీణుల సలహాలేకుండుటవలన నీదేశప్రభుత్వము పాఠశాలాభవనములు మొదలగువానిపైన వృథాగా వ్యయము చేయుచున్నదనియు, ప్రాచ్యము శిల్పమును వృత్తిగా బెట్టుకొనిన యొక వర్గమువారుండిరనియు వారు 16 వ శతాబ్దానంతరము అదృశ్యులైరనియు బలికిరి.

పాఠకులారా! ఈ పైజెప్పబడిన ప్రసంగము లెంతయు ప్రశంసనీయములు. మనదేశము శిల్పము నుద్ధరింపవలెనని వీరు వాదించినారు. అయినను శిల్పమునే యుపజీవనముగ బెట్టుకొనిన వర్గమువారు లేకపోలేదు. వారినిరసనుల ను ... శిల్పమును ... శిల్పుల ప్రోత్సాహము ... అట్టి శిల్పమును వృత్తిగ బూనువారు ... ఆ ధనము ... యుత్కృష్టము

అందు కున్నతపరీక్షలందు త్రుప్తులైన విద్యార్థులే తగినవారు. ప్రస్తుతపు దేశకాలస్థితులనుబట్టి వీరియభిప్రాయము విపరీతముకాదు. శిల్పమును కులవృత్తిగ నవలంబించువారు విశ్వబ్రాహ్మణులు. వారెట్టిదశనున్నారు? చిత్రకళ, అందు కౌశలమును జాలవఱకు గోల్పోయిరి. దానిని దిద్ది సులభముగ వృద్ధిచేసికొనగల సామర్థ్యము వీరియందున్నను వీరింగూర్చి యభిమానముజూపువారు లేనలేరు. స్వజాత్యభిమానశూన్యులగు విశ్వబ్రాహ్మణులు పతులయాదరణ కర్తలుగారని యొప్పుకొనకతప్పదు. వీరు లాభమందవలయునన్న రెండేమార్గములున్నవి. సాధారణవిద్యనభ్యసించి యాత్మగౌరవపూరితులై యితరులతో సరసమానముగ వర్తింపగల్గినచో నప్పుడుద్భవించు స్నేహభావమువలన నితరులయాదరణను బూర్ణముగ సంపాదించుకొని యభివృద్ధికివచ్చుటయొకటి. పరస్పరానురాగముచేత స్వజాతివారలయందు నిష్కాపట్యము వహించి విద్యావ్యాపకముచేసి నొండొరులకు సహాయము చేసికొనుచు, సమష్టిప్రయత్నములవలన నభివృద్ధికివచ్చుట రెండవది. సాధారణపాఠశాలలందు విద్యగరచు బాలురలో విశ్వబ్రాహ్మణబాలు రెందరుగలరో, ఉద్యోగులసంఖ్యలో వీరసంఖ్యయెంతగలదో విచారించినయెడల నెుదటిమార్గ మెంతదాపుగనున్నదో తెలియును. విశ్వబ్రాహ్మణమహాజనసభలలోని తీర్మానము లెంతయాచరణరూపము నందుచున్నవో, మూలనిధి యెంత పెంపొందుచున్నదో ప్రబోధిని యెంత ప్రబలముగనున్నదో విచారించిన రెండవదానిఫలము విశదమగును. వీనిలాభములందుట విశ్వబ్రాహ్మణుల నిసర్గప్రయత్నములనె నాధారపడియున్నది. ప్రతి విశ్వబ్రాహ్మణుడును శ్రద్ధతో నీయంశమును విచారించుకొనవలసియున్నది.

నీతికథ.

(సౌ!! పొన్నలూరి కనకదుర్గాంబ)

పూర్వమొకరాజుగలడు. అతని మంత్రి సద్గుణశీలుడు. చాలవిద్యావంతుడు. యతీశ్వరుని యెడల మిగుల భక్తిగలవాడు. కాని ఒక దు

గుణము మాత్రము కలదు. అదియేమనగా జూదమాడుట. అందువలన మనుజుడు చెడిపోవునని యెరుగనివాడు కాడు. తనవారు చెప్పినను వినకపోయెను. తుదకు రాణీకూడ చెప్పెను. ఆమె మాటయును వ్యర్థమయ్యెను. అందువలన నామె రాజుగారిని జూదమాడవలదని చెప్పుమని పండితునితో చెప్పెను అయినను 'నీవు చెప్పగా వినక నేను చెప్పిన వినునా? అయినను ఒక ఆలోచన చేసి మాటెదను' అనెను. రాజుగారికి యతీశ్వరులయెడల మిగుల భక్తిగావున నేను యతిరూపమున వచ్చి చెప్పెదనని నిశ్చయించుకొని ఒకనాడు యతివేషము దాల్చి మాంసమమ్ము దుకాణముయొద్ద గూర్చుండెను. ఆకస్మికముగా రాజువచ్చుచు యతినిజూచి నమస్కరించి 'స్వామీ మాయింటికి రావలసినది. భిక్ష చేసెదను.' అనగా నాకు మాంసాహారము కావలెనని యతి చెప్పెను. 'ఏమీ యతులు మాంసాహారమును తీసికొనెదరా?' అని రాజడుగగా, 'మాంసము మాత్రముగాదు సారాయికూడ త్రాగెదను.' అనగా రాజువింతపడెను. 'ఏంతమాట నాకెంత నొక వేశ్యకూడ నుండవలయును. ఆ యిద్దరు ఇరువురకును త్రాగుచు తినుచు సంతోషముగానుందుము. అని యతి చెప్పెను. వేశ్యకొరకు డబ్బుకావలెనే మీకు సంపాదనయెట్లు, అనగా జూదమాడి గెలిచెదను. ఓడిన నాడు దొంగతనము చేయుదును అని యతి చెప్పెను. జూదమాడుటయు, దొంగతనము చేయుటయుకూడ నేర్చినదా! అని రాజడిగెను. అంతకంటె మనుజుడు చెడిపోవుమార్గము కలదా యని యతి చెప్పగా రాజు నమస్కరించి స్వామీ మన్నించుము అని జూదమాడుట మానివేసెను.

నీతి–ఎవరైనను జ్ఞానవంతులు తప్పుచేసినయెడల బుద్ధిచెప్పినతర్వాతలో గ్రహించి దిద్దుకొనెదరు. అజ్ఞానులు గ్రహింపజాలరు. పిల్లలవాడు, మద్యపానము, జూదము, జారత్వము, దొంగతనము మున్నగు దురభ్యాసములకు వశపడినయెడల బుద్ధిమంతులు తగినట్లు చివాట్లుపెట్టవలయును.

విచిత్ర ప్రసంగము.

ఆనందరావు—అయిందా...ఆపిల్ల...వివాహం

ఆచార్యులు—(మొగము చిట్లించి) ఏమీ? యెవరన్నాడు! చాలులే నీమాటలు నీవును.

ఆనం—ఏమండీ అంతకోపం రామెందుకనీ? పిల్లకు పెండ్లిచెయ్యారా యేమిటి? వివాహం స్థిరమైనదా అంటే తప్పా.

ఆచా—సరే నాకూ తెలుసును. మాటమాట్లాడితే రెండర్థాలవుతూ వుంటుంది. అయిందా అంటే రజస్వలమాట కాకూడదూ?

ఆనం—నేను పిల్లకు పెండ్లిఅయినదా? అన్నాను. రజస్వలకూడా అయిందా? అయితే సంతోషమే.

ఆచా—మీకు సంతోషం కాకేమి? సైగా బిల్లొకటి పెట్ట్యారుగా సేటకం.

ఆనం—బిల్లు మీ గొంతు పిసికినదా యేమి? మీ పిల్లకు రజస్వలానంతర వివాహం చేస్తేనే గాని పెళ్లిగాదన్నదా? కూడదని అంటారుగాని చేస్తూనే వుంటారు.

ఆచా—ఛీ ఛీ ఎవరు చేస్తారు?

ఆనం—ఎవరా? మొన్న బుచ్చయ్యగారి నాగయ్యగారి సుబ్బయ్యగారి కూతురు పెండ్లికాలా? ఆపిల్ల ఇదివరకే రజస్వల అయిందని బస్తీలో గోల మీరందరు పెత్తనం చెయ్యలేదా? బిల్లొకటి వచ్చింది తంటా!

భార్య—బియ్యే ప్యాసయ్యేవరకు మన అబ్బాయికి పెండ్లి చేసేది లేదని మొన్న శాస్త్రిగారితో చెప్పారే ఇప్పుడు మళ్లీ ఆలోచిస్తూవున్నారెందుకు?

భర్త—ఓసీ పిచ్చిదానా నీకు తెలియదలే వుండు. రాత్రి వచ్చినవారు రెండు వందల రూపాయలు కట్నం ఇస్తానన్నారు.

భార్య—పెండ్లిచేస్తే ఇంకా చదువు సాగుతుందా?

భర్త—సాగినంత సాగుతుంది. అయినా సాగకేమి చేస్తుందిలే. బియ్యేపా సయ్యేవరకు వారినే కర్చులు భరించుమని అంటాను.

భార్య—చెప్పుకుంటారా

భర్త—ఇప్పుడు చెప్పుకోకపోయినా తమవాళ్ళ ఆస్తి మనకేవస్తుంది. వారికీ ఈ వక్క పిల్లకాదా.

వివాహవార్త!

—:0:—

తెనాలితాలూకా మద్దిరాలలో బ్రహ్మశ్రీ అత్తలూరి పున్నయ్యగారి సాన్నిధ్యమున అయిదవవకునూ. రెల వివాహములు 20-5-15 తేదీని జరుపఁబడెను. గోవిందమ్మను బ్రహ్మశ్రీ కోట్లమూడి కాంతయ్యగారికుమారుడు మల్లిఖార్జునాచార్యులకును మహాలక్ష్మమ్మను బ్రహ్మశ్రీ మంగళాపురపు కోట్లింగంగారి అన్నకుమారుడు సబ్రహ్మణ్యమునకును నొసగఁబడెను. వివాహములు సంస్కారవాను కూలముగ జలపుష్పవయత్నము లేని వివాహమునకు జరుపఁబడెను. బ్రహ్మచర్యము, ఐకమత్యము, వివాహములు మున్నగువానిని గూర్చి యుపన్యసింపఁబడెను. స్త్రీవిద్యను గూర్చి బాలికలచే నుపన్యసింపఁబడెను. స్త్రీలు, నీతి, ప్రేమ, ధర్మములు మున్నగువానిని బోధించుచు చక్కనిపాటలను పాడిరి. కాని అలుకసమయమున వరులచేతను వరులపక్షమువారిచేతను శుల్కమడుగఁబడెను. కన్యావరశుల్కములు నిషేధములను తీర్మానము మిచటనిషేధింపఁబడెను. రెండుగంటలకుతక్కువలేని చర్చజరిగినది. ఎట్టకేలకు కన్యాదాతనుపీడించి చేరియొనవరను నిచ్చునటుల నొడఁబఱచి ఆడుబిడ్డలుగలవారి బిరుదులును, దీక్షలు నిలువజాలవనుట సుప్రసిద్ధముగావించిరి. కడుపార కన్నబిడ్డలను తమ స్వాధీనకై ప్రీతిపూర్వకముగా నొసగుచున్న కన్యాదాతలకు వరులుకృతజ్ఞులై యుండుటకుమారుగా వారిహృదయమును తపింపఁజేయుటయు, సంఘమునాయకులే తీర్మానమునకు విముఖులగుటయు శోచనీయము.